Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 131 | హైదరాబాద్ | శుక్రవారం 03 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## పెద్దల సభలో తెలంగాణ పంచాయితీ

### బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా రాజ్యసభలో సవాళ్ల పర్వం
- 'కాళేశ్వరం'పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోండి..
- లేదంటే సభా హక్కుల ఉల్లంఘనే: కేఆర్ సురేశ్‌రెడ్డి
- కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా కాళేశ్వరం: కిషన్‌రెడ్డి
- పెట్టరా పేరు అమరావతి..
- పిలవరా 'కమ్మ'రావతి: ఎంపీ రేణుకాచౌదరి

-2లో



## యూడీఎఫ్ గ్యారంటీల అమలుపై సందేహాలు వద్దు

# తెలంగాణే 'గ్యారంటీ'!

### ఆ హామీలు ఎలా అమలవుతున్నాయో మా రాష్ట్రం వచ్చి చూడండి

- కేరళలో యూడీఎఫ్ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- అవినీతి, కుటుంబ పాలనలో కేసీఆర్, విజయన్‌ల మధ్య పోలికలు
- కేరళను మోదీ బ్రదర్స్ పాలిస్తున్నారంటూ విమర్శలు

కేరళలో యూడీఎఫ్ గ్యారంటీల అమలు సాధ్యమా అని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని.. దానికి సమాధానం తెలంగాణ రాష్ట్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూడీఎఫ్ మేనిఫెస్టోపై విమర్శలు చేసేవారు. ఆ హామీలు తెలంగాణలో ఎలా అమలు అవుతున్నాయో వచ్చి చూడాలని, వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. విజయన్, ఆయన మంత్రులు కూడా ప్రత్యక్షంగా వచ్చి పరిశీలించుకోవచ్చని సవాల్ విసిరారు. గురువారం కొచ్చిలో ఐదు ఇందిరమ్మ గ్యారంటీలతో కూడిన యూడీఎఫ్ మేనిఫెస్టోను ఆవిష్కరించిన అనంతరం రేవంత్ మాట్లాడారు.

**అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మొదటి కేబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా,

- మిగతా 2వ పేజీలో

### పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

- ఫ్యూచర్ సిటీ పర్యటనలో సీఎం ఎఫ్‌సీడీఏ, స్కిల్స్
- వర్సిటీ భవన నిర్మాణ పనుల పరిశీలన
- జూన్ కల్లా రెండింటినీ పూర్తి చేయాలని ఆదేశం



## ఏ పేదోడూ ఆఫీసుల చుట్టూ తిరగొద్దు

### భూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం

### ఇందులో భాగంగానే భూభారతి పోర్టల్ తెచ్చాం: పొంగులేటి

ఆమనగల్లు: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే సమీకృత భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో గురువారం సమీకృత భూభారతి పోర్టల్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేశ్‌కుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు అభివృద్ధి పేరుతో ప్రజల ఆస్తులను దోచుకున్నారని, వారు టెర్రరిస్టుల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారి భూ బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని

- మిగతా 2వ పేజీలో



## గ్రూప్-1 నియామకాలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్

### 563పోస్టుల భర్తీ సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల కొట్టివేత

- హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- కమిషన్ మూల్యాంకన విధానం సరైనదేనని స్పష్టీకరణ
- టీజీపీఎస్సీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి

-2లో

## మళ్లీ జాబిల్లి దరికి..

### విజయవంతంగా నింగిలోకి ఆర్టెమిస్-2 ప్రయోగం

### ఎగువ భూ కక్ష్యలోకి చేరిన వ్యోమగాములు

కేప్ కెనవెరాల్: అల్లంత దూరం నుంచి మానవాళికి కనువిందు చేసే అందాల జాబిల్లిపై పరిశోధనల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. ఐదు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ చందమామ వైపు మానవసహిత యాత్ర ప్రారంభమైంది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ- నాసాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'ఆర్టెమిస్-2' మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన రాకెట్ కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి భారత కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున నింగిలోకి దూసుకెళ్లింది. ఈ వ్యోమగాములు దాదాపు 25 గంటలపాటు భూమి చుట్టూ పరిభ్రమించి.. అనంతరం జాబిల్లి దిశగా

- మిగతా 2వ పేజీలో



# మూసీపై మాస్ నిర్ణయం

### వ్యూహాత్మకంగా అడుగులు వేసిన సీఎం రేవంత్

### ప్రజలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయం

### పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వనున్న సీఎం



**తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు మూసీ చుట్టు తిరుతున్నాయి. విశ్వనగరంగా పేరొందిన హైదరాబాద్‌లో మురికికాలువను తలపిస్తున్న మూసీని ప్రక్షాళన చేయాలని గత ప్రభుత్వాలు పూనుకున్నా.. ఆచరణ సాధ్యం కాలేదు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మంగా మూసీ ప్రక్షాళన, సుందరీకరణతో పాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఈ విషయంలో విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ మూసి ప్రాజెక్టు ప్రక్షాళనలో ప్రజల్ని భాగం చేయాలని భావిస్తున్నారు. ఇలా చేయడం వల్ల సామాన్యుల్లో ఇది తమకు సంబంధం లేని ప్రాజెక్టు అనే భావన లేకుండా ఉంటుంది. ఏదైనా ప్రజా భాగస్వామ్యంతో చేస్తేనే సక్సెస్ అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో ప్రజల సలహాలు, సూచనలను ఆహ్వానించింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్ ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకోవచ్చని ప్రకటించడం ద్వారా, ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై పారదర్శకతను ప్రదర్శిస్తోంది. సాధారణంగా ఇటువంటి భారీ ప్రాజెక్టులు ప్రభుత్వ నిర్ణయాల మేరకే సాగుతుంటాయి, కానీ ఇక్కడ ప్రజల భాగస్వామ్యాన్ని కోరడం వల్ల ఇది మన ప్రాజెక్టు అనే

- మిగతా 2వ పేజీలో



## త్వరలోనే ఖేల్ ఖతం

### మరో 3 వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు

- లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయి
- మా దళాలు పని పూర్తిచేస్తాయి
- ఇరాన్‌ను రాతియుగంలోకి తిరిగి తీసుకెళ్తాం
- జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్‌లో కీలక వ్యూహాత్మక లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయని, తమ సైనిక దళాలు త్వరలోనే అక్కడ పని పూర్తి చేస్తాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని గట్టిగా సమర్థించారు. ట్రంప్ బుధవారం రాత్రి జాతినుద్దేశించి దాదాపు 20 నిమిషాలపాటు ప్రసంగించారు. పశ్చిమాసియాలో కల్లోలం మొదలైన తర్వాత ఆయన ప్రైమ్--టైమ్ ప్రసంగం చేయడం ఇదే మొదటిసారి. అమెరికా సైన్యం ఇప్పటికే ఎన్నో ఆపరేషన్లను విజయవంతంగా పూర్తిచేసిందని అన్నారు. తమ లక్ష్యాలన్నీ ఇప్పటివరకు నెరవేరాయని, కొన్నిసార్లు లక్ష్యం కంటే ఎక్కువే సాధించామని చెప్పారు. స్వల్పకాలంలో ఇరాన్ వరుస దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. రాబోయే రెండు మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర స్థాయిలో దాడులకు దిగబోతున్నామని హెచ్చరించారు. రెండు వారాల్లో యుద్ధం ముగిసిపోవచ్చని సంకేతాలిచ్చారు. శత్రువును ఈసారి గట్టిగా దెబ్బ కొడతామన్నారు. వారిని(ఇరాన్) రాతియుగంలోకి తిరిగి తీసుకెళ్తామని, ఎందుకంటే వారు ఆ యుగానికి చెందినవారేనని

# ఏ పేదోడూ ఆఫీసుల చుట్టూ తిరగొద్దు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ఐదు మండలాలలో సమీకృత భూభారతి పోర్టల్‌ను గురువారం నుంచి అమలు చేస్తున్నామని, 45 రోజుల పాటు పరిశీలించిన తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులతో జిల్లాకు ఒక మండలంలో పోర్టల్‌ను అమలు చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఏ పేదోడు ఏ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఏ అధికారి దగ్గరకు వెళ్లి ప్రాధేయపడాల్సిన అవసరం ఉండకూడదని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌తో పోర్టల్‌లో లాగిన్ అయితే అన్ని సేవలు పొందొచ్చని వివరించారు. రాష్ట్రంలో ఉన్న సాదా బైనామాలకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. రాష్ట్రంలో సర్వేయర్ల కొరత లేకుండా 5,300 మందికి రెండు విడతల్లో ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి మండలానికి 4 నుంచి ఆరుగురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించామని తెలిపారు. భూముల సర్వే విషయంలో పాత పద్ధతులకు స్వస్తి పలికి రోవర్లతో కచ్చితమైన సర్వే చేయిస్తున్నామని, ఇప్పటికే 411 రోవర్లు ఉన్నాయని మరో 400 రోవర్లు రాబోతున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, డీఏఓ ఉషారాణి, డీఈఓ సుశీందర్‌రావు, డీఎంహెచ్ఓ డా.లలితాదేవి, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ఫయాం ఖాద్రి, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, టీపీసీసీ నేతలు బాలాజీసింగ్, అయిల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

# త్వరలోనే ఖేల్ ఖతం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై యుద్ధంలో తమ జవాన్లు సైతం మరణిస్తున్నారని ట్రంప్ గుర్తుచేశారు అయినప్పటికీ వెనక్కి తగ్గబోమని, చేయాల్సిన పనిని చాలా వేగంగా, కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. లక్ష్యానికి చాలా చేరువలోకి వచ్చేశామని ఉద్ఘాటించారు. అయితే, ఇరాన్‌పై భూతల దాడుల గురించి ట్రంప్ ప్రస్తావించలేదు. నాటో కూటమి తీరుపైనా స్పందించలేదు. నాటో దేశాలు తమకు సహకరించడం లేదని ఆయన కొన్నిరోజులుగా అసంతృప్తి వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌తో చర్చల గురించి కూడా మాట్లాడలేదు. ట్రంప్ తన ప్రసంగంలో ఇంకా ఏం చెప్పారంటే..

**హార్మూజ్‌ను స్వాధీనం చేసుకోండి**

"అమెరికా సైన్యం గతంలో ఎన్నో యుద్ధాల్లో పోరాటం సాగించింది. ఇరాన్‌పై పోరు 32 రోజులకు చేరింది. ఈ యుద్ధం ముగించడానికి కొంత సమయం పడుతుంది. రెండు ప్రపంచ యుద్ధాలు, కొరియా, వియత్నాం, ఇరాక్ యుద్ధాలు సంవత్సరాలపాటు కొనసాగాయి. ఇరాక్ యుద్ధభూమిలో అమెరికా సాయుధ బలగాలు వేగవంతమైన, నిర్ణయాత్మకమైన, తిరుగులేని విజయాలు సాధించాయి. అమెరికా సైనిక చర్య చాలా శక్తివంతమైనది, అద్భుతమైనది. అమెరికా అత్యంత శక్తివంతమైన దేశం అనే సంగతి మర్చిపోవద్దు.

# మూసీపై మాస్ నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్య భావన సామాన్యుల్లో ఏర్పడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఈ ప్రాజెక్టుపై విపక్షాలు చేసిన విమర్శలను, ప్రజల్లో ఉన్న సందేహాలను పటాపంచలు చేయడానికి ప్రజా సంప్రదింపుల ను ఆయుధంగా చేసుకున్నారు. కేవలం ఈమెయిల్స్ స్వీకరించడమే కాకుండా, విలువైన సూచనలు ఇచ్చే వారితో క్యాబినెట్ సబ్-కమిటీ నేరుగా సమావేశమవుతుందని ప్రకటించడం ఈ ప్రక్రియపై నమ్మకాన్ని పెంచుతోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను మరియు ప్రజా ఆకాంక్షలను క్రోడీకరించి తుది రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయనుంది.

**ప్రజల నుంచి ఇన్‌పుట్స్**

మూసీ ప్రాజెక్టు ఫేజ్-1 , ఫేజ్-2 కి సంబంధించి కేవలం నది ప్రక్షాళనే కాకుండా, నిర్వాసితుల పునరావాసం, ఉపాధి అవకాశాలు , నదీ తీర అభివృద్ధి నమూనాలపై కూడా ప్రజల నుంచి ఇన్‌పుట్స్ కోరుతున్నారు. ఇది కేవలం పర్యావరణ ప్రాజెక్టుగానే కాకుండా, సామాజిక బాధ్యతతో కూడిన అభివృద్ధిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా నిరుపేదలకు అన్యాయం జరగకుండా, వారి జీవనోపాధిని దెబ్బతీయకుండా ముందుకు సాగాలనే సంకల్పాన్ని ప్రభుత్వం పదే పదే చాటుతోంది. ఏదైనా భారీ మార్పు రావాలంటే అది ప్రజా భాగస్వామ్యం ఉన్నప్పుడే విజయవంతం అవుతుందనేది చారిత్రక సత్యం. సామాన్యుల నుంచి నిపుణుల వరకు అందరినీ ఈ ప్రక్రియలో భాగం చేయడం ద్వారా, భవిష్యత్తులో తలెత్తే అడ్డంకులను ముందే నివారించవచ్చని సీఎం భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చే ఈ మహా యజ్ఞంలో ప్రజల ఆలోచనలకు పెద్దపీట వేయడం ద్వారా, రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పబ్లిక్ సెంటిమెంట్‌ను ప్రాజెక్టుకు అనుకూలంగా మలుచుకోగలిగారని అనుకోవచ్చు

# గ్రూప్-1 నియామకాలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చేపట్టిన 563 గ్రూప్--1 పోస్టుల నియామకాలకు ఉన్న న్యాయపరమైన అడ్డంకులు ఎట్టకేలకు తొలగిపోయాయి. ఈ నియామక ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. గ్రూప్--1 నియామకాలకు ఆమోదం తెలుపుతూ గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు గురువారం తుది తీర్పును వెలువరించింది. గ్రూప్--1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ పి. ఆదిత్య తదితరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం.. నియామక ప్రక్రియలో కమిషన్ అనుసరించిన విధానాలను తప్పుబట్టలేమని స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నియామకాలను సమరి?థంచిందని.. ఆ తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెబుతూ పిటిషన్లను కొట్టేసింది. విచారణ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్‌రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. నియామక ప్రక్రియలో కమిషన్ అత్యంత పారదర్శకత పాటించిందని కోర్టుకు వివరించారు. మెయిన్స్ మూల్యాంకనంలో అత్యంత శాస్త్రీయమైన 'ట్రిపుల్ ఎవాల్యుయేషన్'(మూడంచెల మూల్యాంకనం) విధానాన్ని అనుసరించినట్లు తెలిపారు. మూల్యాంకనకర్తలు మా ర్కులు వేసేటప్పుడు ఉండే వ్యత్యాసాలను (కొందరు కఠినంగా, మరికొందరు ఉదారంగా వేయడం) తగ్గించి, అభ్యర్థులకు న్యా యం చేసేందుకే ఈ పద్ధతిని అమలు చేశామన్నారు. మొదటి రెండు విడతల్లో బార్‌కోడ్‌విధానం పాటించామని.. మూడో విడ తలో మూల్యాంకనకర్తకు అభ్యర్థి వివరాలు తెలియకుండా ఉండేందుకు, గోప్యతను కాపాడేందుకు మాత్రమే బార్‌కోడ్ వినియోగించలేదని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు వెబ్‌నోట్ల ద్వారా అభ్యర్థులకు సమాచారం అందించామని పేర్కొన్నారు. మూడో విడత మూల్యాంకనంలో బార్‌కోడింగ్ లేకపోవడం వల్లే అక్రమాలకు ఆస్కా రం ఏర్పడిందని.. సుమారు 924 మంది అభ్యర్థుల ఎంపికలో వ్యత్యాసాలు ఉన్నాయ ని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. జవాబుల 'కీ'లోనూ లోపాలు ఉన్నా యని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వాదనల సందర్భంగా మూల్యాంకన విధానం, బార్‌కోడింగ్ మినహాయింపు తదితర సాంకేతిక అంశాలపై కమిషన్‌ను ప్రశ్నించిన ధర్మాసనం.. టీజీపీఎస్సీ దాఖలు చేసిన అఫిడవిట్లను, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించింది. కమిషన్ వాదనలతో ఏకీభవించిన న్యాయ స్థానం.. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని నిర్ధారించుకున్న అనంతరం పిటిషన్లను కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

# పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

## ఫ్యూచర్ సిటీ పర్యటనలో సీఎం

- ఎఫ్‌సీడీఏ, స్కిల్స్ వర్సిటీ భవన నిర్మాణ పనుల పరిశీలన
- జూన్ కల్లా రెండింటినీ పూర్తి చేయాలని ఆదేశం



ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)

ఫ్యూచర్ సిటీ పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. కేరళ పర్యటన ముగించుకుని గురువారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న సీఎం నేరుగా ఫ్యూచర్ సిటీకి చేరుకున్నారు. తొలుత ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని, ఆ తర్వాత స్కిల్స్ యూని వర్సిటీ భవనాన్ని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. మే నాటికి ఎఫ్‌సీడీఏ పనులు, జూన్ చివరి నాటికి స్కిల్స్ యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడి నుంచి పవర్‌గ్రిడ్ సెంటర్‌కు చేరుకున్నారు. కొంగరకలాన్ నుంచి మీర్‌ఖాన్‌పేట్, అక్కడి నుంచి ఆకుతోటపల్లి వరకు ఏర్పాటు చేస్తున్న 330 అడుగుల విస్తీర్ణంలోని గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులు సహా రేడియల్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లను తొలగించి ఖర్చుకు వెనుకాడకుండా భూగర్భ విద్యుత్ కేబుళ్లను వేయాలని ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీ భవిష్యత్తు పెట్టుబడులకు స్వర్గధామమని, ఇక్కడ అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయని, త ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని సీఎం ఈ సందర్భంగా చెప్పారు.

**అధికారుల ఉరుకులు, పరుగులు**

మధ్యాహ్నం 3.55కు ఇక్కడికి చేరుకున్న సీఎం..సాయంత్రం 5.10 గంటల సమయంలో తిరుగు ముఖం పట్టారు. సీఎం పర్యటన ఆఖరి నిమిషంలో ఖరారు కావడంతో అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. సీఎం వస్తున్న సమాచారం అధికార పార్టీ నేతలకు కూడా లేకపోవడం విశేషం. సీఎం వెంట సీఎస్ రామకృష్ణారావు, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉన్నారు. సీఎం రాకకు ముందే పవర్ గ్రిడ్ కేంద్రానికి చేరుకున్న సీఎస్.. విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# యూడీఎఫ్ గ్యారంటీల అమలుపై సందేహాలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణే 'గ్యారంటీ'! ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ --2047 మేరకు తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపనున్నామని చెప్పారు. తమ రాష్ట్రం వృద్ధిరేటు 10.8%గా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్య మని తాము నిరూపించామని రేవంత్ పేర్కొన్నారు.

**యూడీఎఫ్ స్వర్ణయుగ పాలన ఖాయం**

అవినీతి, కుటుంబ పాలన అంశంలో కేరళ సీఎం పినరయి విజయన్, మాజీ సీఎం కేసీఆర్‌ల మధ్య అనేక పోలికలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేరళలో పదేళ్లుగా విజయన్ ప్రభుత్వం కొనసాగుతుంటే 2014 నుంచి సుమారు పదేళ్లపాటు కేసీఆర్ తెలంగాణను పాలించారని చెప్పారు. కుటుంబ పాలన, అవినీతి, అసమర్థ పాలన విషయంలోనూ ఇద్దరి మధ్య పోలికలు ఉన్నా యన్నారు. దేశాన్ని, కేరళనూ మోదీ బ్రదర్స్ పాలిస్తున్నారని మోదీ.. విజయన్‌ను ఉద్దేశించి విమర్శించారు. దేవుడి సొంత రాష్ట్రంలో ఆయన ఆస్తికే రక్షణ లేకుండా పోయిందంటూ పరోక్షంగా శబరిమల బంగారం ఉదంతాన్ని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికలతో కేరళలో విజయన్ పాలన ముగిసి యూడీఎఫ్ స్వర్ణ యుగ పాలన మొదలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో కేరళ కాంగ్రెస్ నేతలతోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు.

# పెద్దల సభలో తెలంగాణ పంచాయితీ

న్యూఢిల్లీ: రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు--2026పై జరిగిన చర్చలో తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ చర్చ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. వివిధ అంశాలపై పార్టీలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి. 'కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ'కేంద్ర జలశక్తి మంత్రి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తీసుకోకుండా తెలంగాణ ప్రభుత్వం సొంత నిధులతో నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కనీస అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సభను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించి క్షమాపణ చెప్పాలని, లేకుంటే సభాహక్కుల ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సురేశ్‌రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే మేడిగడ్డ బరాజ్‌లోని రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయన్నారు. తెలంగాణకు జాతీయ ప్రాజెక్టు, ఐటీఐఆర్ కారి డార్, స్టీల్ ఫ్యాక్టరీ, మైనింగ్ యూనివర్సిటీలతోపాటు వెనుకబడిన ప్రాంతాలకు రావాల్సిన రూ.900 కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'భద్రాచలం గ్రామాలను ఏపీలో కలపడం కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టంలోనే ఉంది. అప్పట్లో సోనియాగాంధీతో డిన్నర్ చేసి, ఆమె కాళ్లు పట్టుకున్న కేసీఆర్.. అప్పుడెందుకు ఆ గ్రామాల గురించి అడగలేదు? ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు? కేంద్రం నుంచి పైసా తీసుకోలేదని చెబుతున్నారు. మరి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి కేసీఆర్ దుబాయ్‌లో నోట్లు ఏమైనా ముద్రించారా? అది కేసీఆర్ ఇంట్లో డబ్బు కాదు, ప్రజల డబ్బు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే వివిధ ఆర్థిక సంస్థల నుంచి నిధులు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఒక ఏటీఎంలా మారిపోయింది. ఎన్నికల ముందు కాళేశ్వరంపై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు ఆ పనిచేయడం లేదు'అని కిషన్‌రెడ్డి ప్రశి?నంచారు. పెట్టరా పేరు అమరావతి.. లేకపోతే పిలవరా 'కమ్మ'రావతి అంటూ రాజధాని అమరావతి పేరు చుట్టూ సాగుతున్న రాజకీయాలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రేణుకా చౌదరి తనదైన శైలిలో స్పందించారు. 'అది ఎలాగూ అమరావతే. నేను అప్పటి ముఖ్యమంత్రితో కూడా చెప్పాను.. 'పెట్టరా పేరు అమరావతి.. లేకపోతే పిలవరా పేరు కమ్మరావతి.. పెట్టు పేరు!'అని నేనే అన్నాను. వారికి (కేంద్రానికి) అంత ధైర్యం ఉంటే, చెప్పింది అమలు చేసే సాహసం కూడా చేయమనండి. ఇది కేవలం ఒక కాస్మెటిక్ టచ్ (కంటితుడుపు చర్య) మాత్రమే.'అన్నారు. 'కేంద్రం ఏపీ పునర్విభజన చట్టాన్ని కేవలం తన మిత్రపక్షాలకు(కూటమికి) మేలుచేసేందుకే వాడుకుంటోంది. అదే చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను మాత్రం ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది'అని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రేణుకాచౌదరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భద్రాచలం సరిహద్దుల్లోని ఏటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె సభలో ఆవేదన వ్యక్తం చేశారు.

# మళ్లీ జాబిల్లి దరికి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణాన్ని మొదలుపెట్టనున్నారు. 10 రోజులపాటు సాగే ఈ యాత్రలో భాగంగా.. వారు చంద్రుడిని దాటి ఆవల కూడా వేల కిలోమీటర్లు ప్రయాణిస్తారు. మొత్తంగా 4 లక్షల కిలోమీటర్లకుపైగా దూరం వెళ్లాక యూటర్న్ తీసుకొని భూమికి తిరిగొస్తారు. ఈ మిషన్‌లో వ్యోమగాములు జాబిల్లిపై కాలు మోపరు. చందమామపై మళ్లీ మానవులను దించాలని, అక్కడ మానవ శాశ్వత ఉనికిని ఏర్పాటుచేయాలని నాసా రచిస్తున్న బృహత్ ప్రణాళికలకు ఆర్టెమిస్-2 ఆరంభం వంటిది. 2028 కల్లా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద తమ వ్యోమగాములను దించాలని ఆ సంస్థ భావిస్తోంది. ఆర్టెమిస్-2 మిషన్‌లో భాగంగా శక్తిమంతమైన స్పేస్ లాంచ్ సిస్టమ్ (ఎస్ఎల్ఎస్) రాకెట్.. నలుగురు వ్యోమగాములున్న ఒరాయన్ క్యాప్సూల్‌తో ఫ్లోరిడాలో కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. వేలమంది గుమిగూడి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. 1960లు, 70ల నాటి అపోలో యాత్రలను ఆర్టెమిస్-2 గుర్తుకుతెచ్చింది. ఈ ఏడాది ఆరంభంలో కౌంట్‌డౌన్ పరీక్ష వేళ ఎస్ఎల్ఎస్‌లో ప్రమాదకర హైడ్రోజన్ లీకేజీ సమస్య తలెత్తింది. దీంతో గురువారం మళ్లీ అలాంటి ఇబ్బందేమైనా ఎదురవుతుందేమోనన్న ఆందోళన కొంత శాస్త్రవేత్తల్లో కనిపించింది. అదేమీ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఎల్ఎస్‌లో 26 లక్షల లీటర్ల ఇంధనాన్ని నింపారు. ఇంధనం లీక్ కాకపోయినప్పటికీ.. ప్రయోగం చివరి క్షణాల్లో బ్యాటరీ సెన్సర్లు సరిగా పనిచేయకపోవడం, రాకెట్ ఫ్లైట్ టర్మినేషన్ సిస్టమ్‌కు ఆదేశాలు అందకపోవడం వంటి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాటిని శాస్త్రవేత్తలు సత్వరమే సరిచేయడంతో.. ప్రయోగం సాఫీగా సాగింది. ప్రయోగం తర్వాత కొద్దిసేపు మొరాయించిన టాయిలెట్.. తర్వాత తిరిగి పనిచేయడం ప్రారంభించింది. నింగిలోకి దూసుకెళ్లాక దాదాపు గంట ప్రయాణం తర్వాత వ్యోమగాములు ఎగువ భూ కక్ష్యలోకి ప్రవేశించారు. ఒకరోజు పాటు వారు పుడమి చుట్టూ పరిభ్రమిస్తారు. ఓరియన్ క్యాప్సూల్ ప్రధాన ఇంజిన్‌ను శుక్రవారం మండిస్తారు. దీంతో అది గురుత్వాకర్షణ శక్తిని తప్పించుకొని.. చంద్రుడి దిశగా ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఎగువ భూ కక్ష్యలో వ్యోమగాములు క్యాప్సూల్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకొని పరీక్షిస్తారు. ఒరాయన్ క్యాప్సూల్ వచ్చే సోమవారం చంద్రుడికి అత్యంత చేరువగా వెళ్తుంది. ఆ సమయంలో వెలుతురు బాగుంటే.. వ్యోమగాములు జాబిల్లిని నిశితంగా చూడొచ్చు. చంద్రుడికి ఆవల 6,400 కిలోమీటర్ల వరకూ వారు వెళ్తారు. దీంతో- భూమి నుంచి అత్యంత ఎక్కువ దూరం వెళ్లిన వ్యక్తులుగా ఆర్టెమిస్-2 వ్యోమగాములు రికార్డు పుటల్లోకెక్కుతారు. జాబిల్లి ఆవలకు వెళ్లాక వెనుదిరిగి నేరుగా పసిఫిక్ మహాసముద్రంలో వారు దిగుతారు. ఈ మిషన్‌లో వారు సూర్యగ్రహణాన్నీ కళ్లజోళ్ల సాయంతో వీక్షిస్తారు. 53 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చేపట్టిన తొలి మానవసహిత చంద్రమండల యాత్ర ఇది. మానవరహిత ఆర్టెమిస్-1 మిషన్‌ను నాసా 2022 నవంబరులో చేపట్టింది. అయితే అందులో లైఫ్ సపోర్ట్ సాధనాలు, వాటర్ డిస్పెన్సర్, టాయిలెట్ వంటి సదుపాయాలు లేవు. ఆర్టెమిస్-2లో వాటిని జోడించారు. ఆర్టెమిస్-2 కమాండర్‌గా రీడ్ వైస్‌మాన్ వ్యవహరిస్తున్నారు. ఆయనతో పాటు పైలట్ విక్టర్ గ్లోవర్, మరో ఇద్దరు వ్యోమగాములు క్రిస్టీనా కోచ్, జెరెమీ హాన్సన్ ఈ మిషన్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వార్డు,గ్రామ సభలు

మెదక్, ఏప్రిల్ 02 (ప్రజా తీర్పు ):



ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రభుత్వ అభివృద్ధి పై అవగాహనతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం. మెదక్ శాసన సభ్యులు డా:మైనంపల్లి రోహిత్ రావు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గురువారం మెదక్ పట్టణంలోని దయరా 16,17 వార్డుల్లో, వార్డు సభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు అనంతరం మెదక్ మండలం ముత్తాయి కోట, హవేలీ ఘనపూర్ మండలం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ . ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు. తెలిపారు.గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మున్సిపాలిటీలతోపాటు గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ ,సన్న బియ్యం, తదితర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6న ప్రారంభమైన కార్యక్రమం మార్చి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ జరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పథకాల కింద లబ్దిదారుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ,మహిళకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వంటివి ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతన పథకాల లో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం, అన్ని వర్గాల ప్రజలకు జీవిత బీమా పథకం, దివ్యాంగులకు మోటారు బ్యాటరీ సైకిళ్లు, రైతులకు మేలైన వంగడాలు ఇస్తున్నామని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ఆయా పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలన్నిటిని చదివి వినిపించడమే గాక, గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని వెల్లడించారు . అంతకుముందు గ్రామలలో సర్పంచ్లు, మున్సిపాలి లలో మున్సిపల్ కమిషనర్లు అధ్యక్షతన గ్రామసభను,మున్సిపల్ వార్డు ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్, వార్డు మెంబర్లు ,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 2.**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అలాగే వీడియోను ప్రదర్శించారు. అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామముకు సంబంధించి వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభ నిర్వహిస్తారని గ్రామ ప్రజలు గ్రామసభలో పాల్గొని వారి సమస్యలను తెలపాలని అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన పథకాల వివరాలను నిధుల వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన కొందరు లబ్ధిదారుల నుండి వారి అనుభవాలను స్వయంగా వారి నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. నరేష్, డి.పి.ఆర్.వో పి.నరేష్, తహసీల్దార్ వరందన్, ఎంపిడివో రమా దేవి , గ్రామ సర్పంచ్ శంకరయ్య, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు, వివిధ స్థాయిల అధికారులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవోఎస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**వేములవాడ, రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

టీఎన్జీవోఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ అన్న ను రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను సాధించడమే సంఘం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనం, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగినది.



## అలరించిన నాటక ప్రదర్శన

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 2.**

బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం 7 గంటల వరకు సాగిన నాటక ప్రదర్శన. జగిత్యాల శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి నాటక కళా మండలి అధ్యక్షుడు వంగల భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజారులో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన ఆద్యంతం అలరించింది. బ్రహ్మమ్మ పాత్రధారి నాటకాన్ని రక్తి కట్టించాడు. ఎమ్మెల్యే డాక్టర్ సంజాయ్ కుమార్ నాటకాన్ని ప్రారంభించాడు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళాశ్రీ అధినేత గుండేటి రాజు, టి. వి. సూర్యం, సమిడ్ల శ్రీనివాస్, గట్టు సతీష్, సంకోజి వెంకట రమణ, కౌన్సిలర్ కోరుకంటి రాం, మేకప్ కొమురవెల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వస్త్ర పరిశ్రమకు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసింది

- చేనేత కార్మికులతో కాంగ్రెస్ పై ఉద్యమిస్త...
- మండలి బీ ఆర్ ఎస్ ఎల్పీ ఉప నాయకుడు ఎల్ రమణ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 2.**

శాసనమండలి బడ్జెట్ సమావేశాల్లో రైతులు యువకులు మహిళలు నిరుద్యోగులపై చర్చ జరగలేదు. స్వతంత్రం వచ్చిన తర్వాత ఇలాంటి సమావేశాలను నేను ఎన్నడూ చూడలేదని ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. గురువారం తెలంగాణ భవన్లో విలేకరులతో మాటాడుతూ సభలు జరిగిన తీరు చూస్తుంటే ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. రైతు బంధు పెంచలేదు , రైతు బంధు సకాలంలో ఇవ్వలేదు. ఇక్కడ పాలన తీరు సరిగా లేదుగాని, పక్క రాష్ట్రాలకు వెళ్లి ప్రచారం. చేస్తున్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులను ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల కోసం ఖర్చు చేస్తున్నారు. మొక్క జొన్న పంట తెగ నమ్ముకునే పరిస్థితి వచ్చింది, ఇదే విషయం పై మేము శాసన మండలిలో డిమాండ్ చేశాము. వస్త్ర పరిశ్రమకు తీరని ద్రోహం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది, నేతన్న భీమా కొనసాగిస్తామని చెప్పి మోసం చేశారు. ఇప్పటికైన చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలో ఉండే చేనేత కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగిస్తాం




## అగ్రహారం ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 2 :**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ పూజారులు ఎస్పీ కి స్వాగతం పలికి ప్రత్యేక పూజల నిర్వహించారు.అనంతరం ఎస్పీ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ సి.ఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్,ఏ.ఎస్.ఐ రాజు, ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ గా ప్రకాష్ హొల్లా, కార్యదర్శిగా అన్నారెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 2**

కరీంనగర్ రేకుర్తి లోని లయన్ డాక్టర్ భాస్కర్ మడేకర్ చారిటబుల్ కంటి ఆసుపత్రికి నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులను గురువారం ఎన్నుకున్నారు. చైర్మన్ గా ప్రకాష్ హోల్లా, కార్యదర్శిగా ఇంజనీర్ కోల అన్నారెడ్డి కోశాధికారిగా బొమ్మ పవన్ కుమార్ ఉపాధ్యక్షుడుగా చిదుర సురేష్ ఎన్నికైన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కొండ వేణు మూర్తి, డాక్టర్ టి మురళీధర్ రావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ సమాజంలోని పేదలకు నాణ్యమైన, తక్కువ ఖర్చుతో కంటి వైద్య సేవలను అందించడంలో మరింత కృషి చేస్తామని తెలిపారు. ఆసుపత్రి ద్వారా మరిన్ని ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవలను విస్తరించడం, కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ సీనియర్ సభ్యులు నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులకు అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో మరిన్ని నూతన సేవా కార్యక్రమాలు అమలు అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## చిన్న హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్...

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 2**



జగిత్యాల:చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం రూ. 5 లక్షలు,మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు రూ. 3 లక్షల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిర్వాహక సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



## నాసా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు ప్రపంచ గుర్తింపు

### స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో బోడుప్పల్ పాఠశాలకు రెండో బహుమతి

**బోడుప్పల్, ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**

అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో బోడుప్పల్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ప్రపంచ స్థాయిలో రెండో బహుమతిని సాధించారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ సందర్భంగా.ఎన్ ఏ ఎస్ ఏ (జాతీయ వాయుమండల, అంతరిక్ష పరిపాలన) (జాతీయ అంతరిక్ష సమాఖ్య) సంయుక్తంగా ఈ స్పేస్ సెటిల్మెంట్ పోటీలను నిర్వహించాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో భారతదేశానికి చెందిన శ్రీ చైతన్య విద్యాసంస్థలు అత్యధిక ప్రాజెక్టులతో పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించడం విశేషం. ఈ పోటీల్లో భాగంగా బోడుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానాన్ని సాధించి సంస్థకు, దేశానికి గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. రాజేందర్ మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించడంలో శ్రీ చైతన్య ఎప్పటికప్పుడు ముందంజలో ఉందన్నారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రెహమాన్ అలీ, అకాడమిక్ కోఆర్డినేటర్ డి. రమేష్, డీన్ ఆర్. దీపక్, సి–ఇంచార్జ్ నరేష్, నాసా ఇంచార్జ్ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 2 :**



వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ జోడాం జనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శిం చుకున్నారు. గురు వారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతికి ఘన నివాళి

- మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 2.**



గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ముఖ్య అతిథులు జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప సామాజిక విప్లవకారుడిగా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానేతగా నిలిచారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో కూడా అసమానతలు తొలగించి, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలంటే మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నుండి స్ఫూర్తి పొందుతూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ధైర్యం, నిబద్ధత, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేదిగా ఉండటంతో పాటు సమాజంలో మార్పు తీసుకు రావడానికి దోహదపడిందని అన్నారు. ప్రభుత్వం వెను కబడిన వర్గాల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సక్రమంగా వినియోగించుకుని ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల ఆశయాలను అం దరూ కలసికట్టుగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి అభివృద్ధి అధికారి జి. సునీత, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికా రులు, కలె క్టరేట్ ఏ.ఓ హకీమ్,, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘ ప్రతినిధులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వ పథకాల అమలు





**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 2**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం గురువారం రోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభ/వార్డు సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి హాజరై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఫలాలు అందించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులు, మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులు, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందు కొరకు ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయల ఖర్చు చేసిందని తెలిపారు. ఈ నెలలో 3 నెలల రేషన్ బియ్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్రమంతటా మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా ఇప్పటి వరకు 10 వేలకోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు వడ్డీలేని రుణాలు కల్పించి వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, రుణం పొందిన సంఘాల సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించి మళ్లీ రుణం పొందవచ్చని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని, విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశం కల్పించడం జరిగింది తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ కల్పించి రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కుటుంబ పెద్దగా గుర్తించి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలోని దాదాపు 6 వేల నుండి 7 వేలమంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయని, దివ్యాంగుల పింఛన్ల మంజూరులో దివ్యాంగత్వ పరీక్షల ధ్రువపత్రం ఆధారంగా అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని, దాదాపు 3 వేల ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, 300 ఇండ్లు పూర్తి చేయబడి బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార పథకం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులకు మోటారు సైకిళ్ళు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్నిబట్టి పంట మార్పిడి విధానాన్ని అమలుచేసి ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగుపై వివరించడం జరుగుతుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిర్వహణ, పారిశుద్ధ్య అమలు, త్రాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా సీజనల్, అంటు వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంపొందించవచ్చని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చెన్నూర్ ప్రాంతంలో బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కుటుంబ భీమా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**



గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు.గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు.ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు. అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.




## కుక్కలు, కోతుల బారి నుండి కాపాడండి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 2**

కరీంనగర్ నగరంలోని 4శీవ డివిజన్ హనుమాన్ నగర్, తిరుమల నగర్ ప్రజలను కుక్కలు, కోతుల బెడద నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం 4గావ డివిజన్లో బ్లూ బెల్ స్కూల్ వద్ద జరిగిన ప్రజా పాలన వార్డు సభలో కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని కోరుతూ వార్డు ఆఫీసర్ స్రవంతి, సిఓ పద్మ, జవాన్ సంజీవ్ లకు సిపిఐ నేతలువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ 40వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, తిరుమల నగర్ ప్రజలు వీధి కుక్కల ఆగడాలు భరించలేకపోతున్నారని, కోతుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలను స్కూలుకు పంపించే సమయంలో కోతులు బ్యాగులు గుంజుతూ మనుషులపైకే వస్తున్నాయని, కుక్కలు స్కూల్ పిల్లలకు టిఫిన్ ఇచ్చే సమయంలో వెంటపడుతున్నాయని చిన్న పిల్లల పైకి వస్తున్నాయని దీంతో పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే జంకు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మునిసిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆరోపించారు. వీధి కుక్కలు, కోతులు దాడి చేయడం వల్ల గతంలో హనుమాన్ నగర్ లో ఒక వ్యక్తి మరణించాడని అయినా అధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు.

కుక్కలు, కోతుల దాడుల వల్ల అనేక రకాలుగా ప్రజలు గాయాల పాలై హాస్పిటల్ లో వేల రూపాయలు పోగొట్టుకుంటున్నారని, పనికి వెళ్లి మధ్యాహ్నం భోజనశీ చేయడానికి ఇంటికి వచ్చే వారిని ఇంట్లోకి రానీయకుండా ఇంటి పైన కోతులు ఉండడం వల్ల భోజనం చేయలేని పరిస్థితి కరీంనగర్లో దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే అధికారులు కుక్కలు, కోతుల నుండి ప్రజలను కాపాడాలని లేనిపక్షంలో ప్రజల చేత ఆందోళనలు చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బొడ్ల ప్రభాకర్ భగవాన్ రెడ్డి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు పుష్పల భాస్కర్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (ప్రజా తీర్పు)**

నియోజకవర్గం ఉమ్మడి సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ ఉషోదయ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పుష్పాల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శోభాయాత్రకు విచ్చేసిన రామ–హనుమాన్ భక్తులకు మజ్జిగ మరియు నీటి ప్యాకెట్ లను పంపిణీ చేయడం ద్వారా భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద జిల్లా బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజు , ఏసీపీ బాల గంగా రెడ్డి , మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ విచ్చేసి, శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు స్వయంగా మజ్జిగ పంచి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి పర్వదినం మనకు భక్తి, ధైర్యం, సేవా తత్వం వంటి విలువలను గుర్తు చేస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమా జంలో ఐక్యతను పెంపొం దిస్తాయని, ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఫిరోజ్ , సాజిద్ , పందిరి కార్తీక్ , ముకుంద రావు , రవి కుమార్ , ప్రసాద్ నాయుడు, ప్రశాంత్, శాంతి, సంజీవ్, చరణ్, ఎల్లేష్, డేవిడ్, మహేష్ యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



## వేములవాడ రాజన్న దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 2**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధిలో భాగంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామివారికి మంత్రోచ్చారణల మధ్య సుప్రభాత ధారాభిషేకం, మహాపూజలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని అనుబంధ ఆలయాలలో పరివార దేవతలకు, ఆలయంలో ఉన్న హనుమాన్ మూలమూర్తులకు మేళతాళాల మధ్య వేద స్వస్తి మంత్రాలతో చందనాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న--భీమన్న ఆలయాలతో పాటు అనుబంధ ఆలయాలను మామిడాకులు, కొబ్బరాకులతో చేసిన తోరణాలు మరియు రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ అర్చకులు, వేద పండితులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



## కరీంనగర్‌లో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

**(శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్) ఏప్రిల్ 2**

అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ అధ్యక్షతన, లయన్స్ క్లబ్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయానికి వచ్చిన చిన్నారులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా, లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా గ్రంథాలయానికి నాలుగు సిమెంట్ బెంచీలు అందించారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్ మాట్లాడుతూ, చిన్నారుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రంథాలయాలు పిల్లల జ్ఞాన వికాసానికి ముఖ్య కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. చిన్ననాటి నుంచే మంచి పుస్తకాలు చదవడం ద్వారా పిల్లలు తమ భవిష్యత్తును బలంగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముక్కె శరత్ క్రిష్ణ, కార్యదర్శి మ్యాజిక్ శివకాంత్, ప్రోగ్రాం చైర్మన్ సింగ గమరాజు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ తిప్పాపురం గోశాలలో ఆకస్మిక తనిఖీలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 2 :**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో తిప్పాపురంలో ఉన్న గోశాలను ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోశాలకు వచ్చే డీసీఎం వాహనంలో లోడ్ చేసి తీసుకువచ్చిన హెరిటేజ్ బైపాస్ కేటిల్ ఫీడ్ బ్యాగులను పరిశీలించారు. అందులోని కొన్ని బ్యాగులను తెరిపించి, అందులో ఉన్న పశుగ్రాసాన్ని స్వయంగా చేతులతో తీసి కోడెలకు పెట్టి అవి తింటున్నాయా లేదా, ఆహార నాణ్యత ఎలా ఉందో ప్రత్యక్షంగా పరిశీలించారు. కోడెలకు అందించే ఆహారంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, వాటి సంరక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారులకు, సిబ్బందికి ఈవో సూచనలు చేశారు. గోశాలలోని షెడ్లు, ఇతర సౌకర్యాలు మరియు వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించారు. అలాగే కోడెల నుంచి వచ్చే పెండను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి జరుగుతుందా లేదా అనే విషయాన్ని కూడా ఈవో తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పరివేక్షకులు విజయ్, జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి మరియు గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కమిటీ -- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన నియామకాలు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (ప్రజా తీర్పు)**



తెలంగాణ ప్రదేశ్ కమిటీకి చెందిన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా కూన శ్రీనివాస్ గౌడ్ నియమితులైన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు ఈ సందర్భంగా మాట్లాడుతూ... మాపై ఇంత నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో ఇతర నియామకాలు ఈ విధంగా ఉన్నాయి: జనరల్ సెక్రెటరీ రాము గౌడ్, జిమ్మీ దేవేందర్ జిల్లా సెక్రెటరీ బుచ్చిరెడ్డి, మెట్ట శ్రీనివాస్ యాదవ్, బొబ్బరంగారావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ బాలప్ప ఏరువా వెంకటరమణ నియమితులయ్యారు

# మహానుభావుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

- బెల్లంపల్లి పట్టణ దళిత సంఘాల ఐక్య వేదిక

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 2**

గురువారం దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ముల్సిపాల్ కమిషనర్ సంపత్ ని వారి కార్యాలయంలో కలిసి మహానుభావుల జయంతి ఉత్సవాల గూర్చి చర్చించడం జరిగినది ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు చిలుక రాజనర్సు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహానుభావుల మాసంగా పిలువబడే ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్న మహానుభావుల జయంతి ఉత్సవాలను రాష్ట్ర రాజధానిలో రాష్ట్ర మంత్రి ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలను పిలిచి ప్రభుత్వమే మహనీయుల ఉత్సవాల కమిటీ వేసి, దానికి కుల సంఘాల నుండి ఒకరిని చైర్మన్ గా నియమించి ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు ఉత్సవాలకు సంబంధించి పూర్తి ఖర్చులు ప్రభుత్వమే కేటాయిస్తుందని అన్నారు ప్రభుత్వ నిర్ణయాన్ని అనుసరించి ఇక్కడ కూడా బెల్లంపల్లి పట్టణంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి,మరియు భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్నా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, జయంతి ఉత్సవాల నిర్వహణ బాధ్యతలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ ని కోరడం జరిగినది అని అన్నారు దానికి ఆయన సానుకూలంగా స్పందించారు అని తెలిపారు

ముక్యంగా బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో మున్సిపల్ చౌరస్తాలో ఉన్న పూజ్య బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహం చుట్టూ ఉన్న కాంపౌండ్ చిన్న గోడ ధ్వంసం అయ్యిందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి విషయంలో వెంటనే స్పందించిన కమిషనర్ పూజ్య బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రాంతాన్ని దళిత సంఘాలతో కలిసి సందర్శించి, వెంటనే విగ్రహ ప్రాంతాన్ని మొత్తం చుట్టూ శుభ్రపరిచి 5వ తారీకున నిర్వహించే బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించేల తమ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది అందుకు వారిని బెల్లంపల్లి పట్టణ దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు అభినందించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.





## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గ్రామ సర్పంచ్ సంధ్య మహేందర్.
- ఖాదర్ పేటలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ.

**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండలంలోనీ ఖాదర్ పేట గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మహేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చివరి లబ్ధిదారు వరకు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పచ్చదనాన్ని కాపాడాలని కోరారు. మెరుగైన వైద్య సేవలు నిరంతర విద్యుత్ సరఫరా మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పని చేస్తోందని ఆమె వివరించారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. అనారోగ్యంతో బాధపడుతున్న పెంతల రమకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఆపద కాలంలో పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్
- మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్

**జమ్మికుంట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి,తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావున్ని సర్మించుకుంటున్నాము పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా,రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్ చుట్టు పక్కల గ్రామస్తులు ధర్మన్నదొర అనేవారు తండ్రి చిన్నతనంలోనే చనిపోయాక సర్వమ్మ అతడి తల్లి అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు అతను శివున్ని కూడా ఆరాధించేవాడు తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ ,మేనేజర్ జి రాజిరెడ్డి,గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ గురుకులంలో 7వ తరగతి విద్యార్థి అదృశ్యం

**(వినోద్, ప్రజాతీర్పు మేడ్చల్) ఏప్రిల్ 02**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గురుకుల పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏదులాబాద్‌లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉట్లపల్లి గ్రామానికి చెందిన అవినాష్ 12 అనే విద్యార్థి ఆ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం 5:30 గంటలకు స్పోర్ట్స్ యాక్టివిటీ అనంతరం అతను కనిపించకుండా పోయాడు. స్కూల్‌లో చదవడం ఇష్టం లేదని, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ తీసుకోవాలని తల్లిదండ్రులను పలుమార్లు కోరినా వారు పట్టించుకోకపోవడంతో విద్యార్థి స్వయంగా వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విద్యార్థి చివరిసారి కనిపించినప్పుడు ఆరెంజ్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి ఉన్నాడని సమాచారం. ఈ మేరకు స్కూల్ ప్రిన్సిపాల్ రాములు ఫిర్యాదు చేయగా ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి కోసం పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అవినాష్ గురించి ఏవైనా సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు కోరుతున్నారు.

## ఎన్సాన్ పల్లి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**సిద్దిపేట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**



సిద్దిపేట అర్బన్ మం డలం ఎన్సాన్ పల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూని యర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, పప్పు, బెండకాయ, రసం, పెరుగులను పరిశీలించారు. కూరల నాణ్యత మెరుగు పరచాలని చేసిన కూరలు దాదాపు 40 మంది విద్యార్థులకు సరిపోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం కొలత ప్రకారం ఆహార సరుకులను అందిస్తూ ఆహార పదార్థాలు విద్యార్థులకు సరిపడేంత, రుచికరంగా వండాలని మీ ఇష్టానుసారంగా ఏదో ఒక కూరతో సరి పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కూర సరిపడినంత వండలేదని హాస్టల్ వార్డెన్ పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డిసిఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజీ పడవద్దని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హాస్టల్ వార్డెన్ నుండి ఉపాధ్యాయులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



## తెలంగాణ పౌరుషానికి ప్రతీక, తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన చక్రవర్తి... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 2**

తెలంగాణ పౌరుషానికి ప్రతీక, తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " 14వ శతాబ్దం కాలంలో ఐరోపా చరిత్ర లో పాలకులు, పీడకలను ఎదిరించి పీడుతులను కాపాడడానికి కారణజన్ముడుగా వ్యవహరించిన రాబిన్ హుడ్ పోరాట వీరత్వానికి ఒక నమూనా, తెలంగాణ రాబిన్ హుడ్, తెలంగాణ పౌరుషానికి ప్రతీక, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని, పీడిత ప్రజలకు రక్షకుడిగా నిలిచి దళిత, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని మొదటి సారిగా నిరూపించిన వీరుడు పాపన్న అని, సర్వాయి పాపన్న తెలంగాణ పోరాట యోధుడు మరియు పాలకుడు అని, పాపన్న ఆగస్టు 18, 1650 న వరంగల్ జిల్లా ప్రస్తుతం జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలం ఖిలాసాపూర్ గ్రామంలో గౌడ కులంలో జన్మించాడని, పాపన్న తండ్రి నాసగోని ధర్మన్న, తల్లి సర్వమ్మ అని, తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వమ్మ పాపన్నను పెంచారని, అందుకే ఆయన తల్లి పేరును తన పేరు ముందు పెట్టుకుని సర్వాయి పాపన్నగా చరిత్రలో నిలిచారని, చిన్నతనం నుంచే మొగల్ పాలకుల, జమీందారుల, జాగిర్దారుల దౌర్జన్యాలను చూసి తిరుగుబాటు బాట పట్టాడని, అగ్రకుల భూస్వాముల గడీలు, కోటలపై దాడి చేసి సంపదను దోచుకుని పేదలకు పంచాడని, పాపన్న తన పోరాటం కోసం 1200 మందితో సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడని, ఈ సైన్యంలో చాకలి నర్సన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాండ్లు,పీర్ సాహెబ్ వంటి సబ్బండ కులాల ప్రజలు అండగా నిలిచారని, పాపన్న తన తల్లి పేరు మీద ఖిలాసాపూర్ వద్ద తాటికొండ కోటను నిర్మించాడని, ఆ తర్వాత వేములకొండ, షాపూర్, భువనగిరి, గోల్కొండ కోటలను కూడా ఆక్రమించాడని, గోల్కొండ కోటను ఆక్రమించి రాజుగా స్వయం పాలన సాగించాడని, తన పాలనలో అందరికీ సమాన హక్కులు కల్పించి, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడారని, ఈ పోరాటంలో మొగల్ సైన్యాలను కూడా ఓడించి వారికి పెద్ద సవాల్ గా నిలిచాడని, బహదూర్ షా ఆదేశాలతో మొగల్ సైన్యాలు పాపన్న పై దాడి చేశాయని, ఈ యుద్ధంలో గాయపడి పాపన్న హుస్నాబాద్ ప్రాంతంలో అజ్ఞాతంలో జీవించాడని చరిత్రకారులు చెప్పారని, అయితే పాపన్న మరణం పై భిన్న కథనాలు ఉన్నాయని, ఒక కథనం ప్రకారం మొగల్ సైనికులకు పట్టు పడకుండా ఆత్మహత్య చేసుకున్నాడని, మరో కథనం ప్రకారం 1709లో మొగల్ సైన్యం పాపన్న తలనరికి బహదూర్ షాకు తల కానుకగా పంపించిందని చరిత్రకారులు చెబుతారని, మొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచి భావితరాలకు అందించాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సయ్యద్ షబ్బీర్, పబ్బ కిరణ్, అక్కెనపల్లి పరశురాం, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామ సభ

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య**

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 2**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం కిష్టంపేట, తాండూర్ గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలకు అధికారులతో కలిసి హాజరై 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపల్ కార్పొరేషన్ లోని డివిజన్లు, మున్సిపాలిటీలలోని వార్డులలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని, ఈ పథకాల ప్రగతి వివరాలను ప్రజలకు వివరించి పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలు, వార్డు సభల ద్వారా ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సాహం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యుత్, పంచాయతీ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మాసాయిపేట్ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ


**వంజరపు ఎల్లం, మాసాయిపేట్ ఏప్రిల్ 2 (ప్రజా తీర్పు)**




మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేసి ఫిర్యాదులను స్వీకరించారు ఈ గ్రామ సభలో చర్చించిన విషయాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సన్న రకం వడ్లుకు బోనస్ పింఛన్ గృహజ్యోతి కల్యాణ లక్ష్మి నూతన రేషన్ కార్డుల గురించి చర్చించారు గ్రామంలో రెండు తీవ్రమైన సమస్యల గురించి ఎక్కువగా కరెంటు సరిగా రావడం లేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు ఏ ఈ మనోహర్ సమయానికి స్పందించడం లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు మాసాయిపేట మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో పి హెచ్ ఈ సెంటర్ లేకపోవడం తో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై వేరే గ్రామాలకు వెళ్లవలసి వస్తుందని పూర్తిస్థాయిలో జూష్ట్రషె సెంటర్ ని 50 పడకల ఆసుపత్రి గా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి మాట్లాడుతూ నూతన పథకాలను గురించి తెలిపారు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు రేట్రో పిటెడ్ మిటరైజ్డ్ వాహనాల పంపిణీ ఈ పథకాలు రాబోవు మాసాల్లో ఉంటాయని తెలిపారు గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అన్ని రకాలుగా గ్రామ అభివృద్ధి చేయడానికి వెనుకాడది లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి ఎమ్మార్వో జ్ఞానజ్యోతి ఉప సర్పంచ్ పసుల వెంకటేష్ కార్యదర్శి రాణి కరెంట్ ఏఈ మనోహర్ పి హెచ్ ఎన్ కృష్ణవేణి అంగన్వాడీ టీచర్లు మహిళా మండల గ్రూప్ సభ్యులు వార్డ్ మెంబర్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి





- టఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్.
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసిన టఫ్ నేతలు

**జమ్మికుంట, ఏప్రిల్ 2 ప్రజాతీర్పు**

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమకారులకు సముచిత స్థానం ఇవ్వడమే కాకుండా వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చుదామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ విషయంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ చర్చించారని త్వరలోనే కమిటీ విధివిధానాలను చర్చించి కావు న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

**ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన టఫ్ నేతలు**

**అండగా ఉంటా అధైర్య పడొద్దు... విజయశాంతి**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎక్కట్టి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు తమ వెంట ఉంటానని ఎమ్మెల్సీ విజయశాంతి హామీ ఇచ్చారు. ఉద్యమకారుల సమస్యల గురించి చర్చించిన విజయశాంతి కి ఉద్యమకారులు అభినందనలు తెలియజేశారు.

## చిన్న ఘటనలకు మతరంగు పూస్తే కఠిన చర్యలు -సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- నిర్మల్, భైంసా ఇంచార్జి ఏ ఎస్పీ సాయి కిరణ్

**నిర్మల్ ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**



తాగిన మైకం లో వ్యక్తుల మధ్య జరిగే చిన్నపాటి గొడవలు, చిల్లర తగాదాలు, సాధారణ రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కావాలని కొంత మంది ఆకతాయిలు మత రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు.ఇటువంటి చర్యలు ప్రజల మధ్య అనవసరమైన ఉద్రిక్తతలు, విద్వేషాలను సృష్టించ డానికి ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని ఎ ఎస్పీ సాయికిరణ్ అన్నారు. అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేయడం, సంఘటనలను వక్రీకరించి మతపరమైన కోణంలో చూపించడం వంటి చర్యలను కఠినంగా పరిగణిస్తామని హెచ్చరించారు.రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అట్లే ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నిజానిజాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎ ఎస్పీ సాయికిరణ్ కోరారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కి ఘన నివాళులు

**ఘట్కేసర్, ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**




నేడు తెలంగాణ శివాజీగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సామాన్య గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న, అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి మొఘల్ సామ్రాజ్యానికే సవాల్ విసిరిన మహా విప్లవ వీరుడు. తన సాహసం, ధైర్యంతో ఢిల్లీ సుల్తానులను గడగడలాడించిన చరిత్ర ఆయనది. సమానత్వ స్థాపన కోసం కుల, మత భేదాలకు అతీతంగా సుమారు 12 వేల మంది సైన్యాన్ని సమీకరించి బహుజన రాజ్యాన్ని స్థాపించారు. రాజ్యపాలన సామాన్య ప్రజలకూ హక్కు అని తన కార్యాచరణ ద్వారా నిరూపించారు. ఈ సందర్భంగా ఘట్కేసర్‌లోని పాపన్న చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, ఘట్కేసర్ మాజీ కౌన్సిలర్ బండారి అంజి గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం సోమన్న గౌడ్, ఘట్కేసర్ గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

**భక్తిశ్రద్ధలతో ప్రభబండ్ల విన్యాసాలు.. ఘనంగా మహా అన్నదానం.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం రాత్రి వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.ఆలయ నిర్మాణానికి పూర్వం స్థలాన్ని దానం చేసిన దివంగత కొత్వాల రామచందర్ రావు జ్ఞాపకార్థం, ఆయన భార్య కుమార్తెలను గ్రామ ఆలయ కమిటీ పెద్దలు సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రభబండ్ల విన్యాసాలు సాంస్కృతిక నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వట్టే రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం గ్రూపులోని 106 మంది దాతల సహకారంతో రూ. 1,21,052 నగదు, 4.75 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి మహా అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. విరాళాల సేకరణలో కీలక పాత్ర పోషించిన గ్రూప్ అడ్మిన్ ఫౌండర్ పులి దేవేందర్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రూప్ క్రియేటర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అన్ని దానాలకంటే అన్నదానం మిన్న అని పుట్టిన ఊరి రుణం తీర్చుకునే భాగ్యం దాతలకు దక్కిందని కొనియాడారు. ఓపిక సహనంతో ముందుకు సాగితే విజయం సాధ్యమని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ పోలాటి గణపతి రెడ్డి, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ సిబ్బంది, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## కనులపండువగా అమ్మవారికి పల్లకి, ఊయల సేవ, సహస్ర దీపారాధన

**(వకుళాభరణశీ భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్) ఏప్రిల్ 2**



పౌర్ణమి సందర్భంగా గురువారం కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ దేవాలయంలో అమ్మవారికి ఆలయ ప్రధా నార్చకులు పవనకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి పల్లకి సేవ, సహస్ర దీపారాధన గావించారు. అలాగే ఊయల సేవతోపాటు విశేష హారతి తదితర పూజా కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్, చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ 34 కోట్ల 70 లక్షలు..

**జమ్మికుంట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన 34 కోట్ల 70 లక్షల బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో 2026- 27 ఆర్థిక సంవత్సరం క్యాపిటల్ గ్రాండ్ 24 కోట్ల 69 లక్షలు , 2026-27 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయము 9 కోట్ల 64 లక్షలు, మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల జీతాలు ఆదాయ, వ్యయాలు వంటి పలు అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

## నేరెడ్మెట్‌లో బ్రాహ్మణ సమాజానికి భూమి కేటాయింపు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**(వినోద్, ప్రజాతీర్పు మేడ్చల్ ) ఏప్రిల్ 2**



మల్కాజిగిరి నియోజకవర్గంలో బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి కీలక నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ను ఆచార్య ఎన్‌జీఓ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తో కలిసి ప్రతినిధి బృందం ఎమ్మెల్యేను కలసి శాలువాతో సత్కరించింది. నేరెడ్మెట్ ప్రాంతంలో బ్రాహ్మణ సమాజానికి ఒక ఎకరం భూమిని కేటాయించేందుకు తీసుకున్న చర్యలను వారు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజానికి దీర్ఘకాలంగా ఉన్న అవసరాన్ని గుర్తించి తీసుకున్న ఈ నిర్ణయం అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే సంబంధిత అధికారుల సహకారానికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సమాజ సేవా కార్యక్రమాల్లో కలిసి పనిచేయాలని ఆచార్య ఎన్‌జీఓ ప్రతినిధులు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, రుద్రవీణ బాలసుబ్రమణ్యం, జి. సుబ్రహ్మణ్యం, మురళి కృష్ణ, శాస్త్రి, శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఇన్స్పిరేషన్ వరల్డ్ రికార్డ్

**సామాజిసేవ, సమాజ ప్రభావములో శ్రేష్టత అంశంలో అవార్డు.**

**బోడుప్పల్, ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ లో శ్రీ అయ్యప్ప జన్మదిన సందర్భంగా మహాపూడి పూజ ఫౌండర్, ధర్మకర్త పూజల మహేష్ బాబు, చైర్మన్ డాక్టర్ రంజిత్ పూజల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. 2008వ సంవత్సరంలో నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ అయ్యప్ప స్వామి కృప కటాక్షాలు భక్తులకు ఎల్లవేళలా అందిస్తుంది. ఈ అయ్యప్ప దేవాలయం అన్నదానము, సామాజిక సేవ, సమాజ ప్రభావంలో శ్రేష్ఠత అనే అంశంపై ప్రపంచ రికార్డు నెలకొల్పి, సమాజ సేవ పట్ల అసాధారణమైన కరుణ, అంకితభావాన్ని ప్రదర్శించినందుకు గుర్తింపుగా పురస్కారాన్ని పొందింది. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు మాట్లాడు "ఇన్స్పిరేషన్ వరల్డ్ రికార్డ్ హోల్డర్"గా మేము అధికారికంగా ప్రకటిస్తున్నాము. ఈ ధృవపత్రం 22 మార్చి 2026న జారీ చేయబడింది. అభిరుచి వారసత్వంగా మారే చోటే స్ఫూర్తిగా నిలుస్తుందని అవార్డు రావడం ద్వారా బాధ్యతలు పెరిగాయని భక్తులకు సేవ చేయడము అదృష్టంగా భావిస్తున్నామని, భగవంతుని కృప వల్ల అవార్డు రావడం దేవాలయానికి మాకు ఎంతో గర్వకారంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవక్స్, మెంబర్స్ సోన్నతి గిరి ప్రసాద్, సురేష్ కుమార్, బ్రీడర్ ఈశ్వర్ రెడ్డి, డి రాజేష్, నిరంజన్, సందీప్ రెడ్డి, తులసి కుమార్, ఆనంద్, వెంకటేష్, సాయి తేజ, పూజారులు శివభూషణ్ మిశ్రా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసేడు గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

- ప్రభుత్వ పథకాలపై అవగాహన..
- 100 రోజుల పాలనలో సైడ్ డ్రైనేజీ, బస్టాండ్, మరుగుదొడ్ల నిర్మాణం
- రానున్న రోజుల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల - కుమార్

**జమ్మికుంట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**



ఇల్లందకుంట మండలం సిరిసేడు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రేణికుంట్ల శ్యామల - కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ అనే గీతం ఆలపించి తదుపరి ముఖ్యమంత్రి సందేశం గ్రామస్తులకు చూపించారు.. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల పనుల వివరాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ రేణికుంట్ల శ్యామల - కుమార్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం.గృహజ్యోతి, చేయుత పెన్షన్స్, మహాలక్ష్మి పథకములో భాగంగా గ్యాస్ సిలెండర్ సబ్సిడి, తడి - పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. వేసవి నేపథ్యంలో మంచినీటిని వృదా చేయకుండా చూడడం ఇతర అంశాలపై సూచించారు.

**100 రోజుల పాలనలో సైడ్ డ్రైనేజీ, బస్టాండ్, వాష్ రూమ్స్ నిర్మాణం :**

సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజులలో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నామని శ్యామల తెలిపారు. ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజీ గత 25 సంవత్సరాలుగా పరిష్కారం కానటువంటి డ్రైనేజీని పూర్తిచేశామన్నారు.. ఎస్సీ కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మించామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సిరిసేడు కి చెందిన గన్ను సంపత్ సహకారంతో బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.. ఆదివారం వారసంత కు వచ్చేటువంటి మహిళలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ లో మరుగుదొడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేదకు అర్హునికి అందే విధంగా పారదర్శకంగా పరిపాలన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి సారంగం అమ్మ గోని రమేష్ వరలక్ష్మి కాశమల శ్రీలేఖ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్లగొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహణ

**( శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్) ఏప్రిల్ 2**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మానకొండూరు నియోజకవర్గంలోని నల్లగొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామస్థులతో చర్చించారు. ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభ ద్వారా ప్రజాపాలనను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా తీసుకెళ్లడమే లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.



## నూతన వధూవరులకు వివాహ వేడుక నిర్వహించిన టీజేఏ సూర్యపేట జిల్లా కమిటీ

**సూర్యాపేట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో ని మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ సమీపంలో ని తిరుమల తిరుపతి దేవస్థానం మట్టపల్లి కళ్యాణ మండపం నందు హిందూ సంప్రదాయబద్ధంగా మేళ తాళాల నడుమ ఇరువురి కుటుంబ సభ్యుల సమక్షంలో కులాంతర వివాహము జరిపించడం జరిగింది. ఇరువురు కులాలు వేరైనా ఇరువురి కుటుంబ సభ్యులను ఒప్పించి వారి అనుమతితో ఘనంగా వివాహ వేడుకను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, కమిటీ సభ్యులు కొల్లోజు నాగేంద్రా చారి, బయ్యారపు రవీంద్ర మరియు మహిపాల్,అజంతా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి

**సిద్దిపేట్, హుస్నాబాద్ ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్, సర్వాయిపేట గ్రామాల మధ్య ఉన్న కొమ్ము గుట్ట వద్ద బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు మార్క అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన బహుజనుల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గౌడ సంఘాల నాయకులు, జేఏసీ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపేట గ్రామ సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, పెద్ది వెంకట నారాయణ, పొన్నం అనూప్, గౌడ సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, వెంకన్న గౌడ్, మాటూరి గోపి గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, ఉప సర్పంచ్ బాల్ రెడ్డి , జంపన్న, మాచెర్ల రమేశ్ గౌడ్, ఇల్లందుల లక్ష్మణ్, గట్టు రాములు, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి, వివిధ మండలాల గౌడ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత డిసిపిఓ రవికుమార్

**సూర్యాపేట ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో బాగంగా ఆత్మకూర్ (ఎస్) మండలంలోని తుమ్మల పెన్పాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ గ్రామ సభ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం(డిసిపియు) పిల్లల పరిరక్షణ సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీసీపీఓ రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు ముఖ్యమైన అంశాలపై గ్రామ ప్రజలకు వివరించారు. అనాథ పిల్లలకు విద్యా సహాయం అందించడం, గురుకుల పాఠశాలల్లో సీట్లు కల్పించడం,పోక్సో కేసుల్లో బాధిత పిల్లలకు అందించే సేవలు,స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం,బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే,పిల్లలకు సంబంధించిన ఏవైనా సమస్యలు,అన్యాయాలు లేదా ప్రమాద పరిస్థితులు ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మన ఊర్లో పిల్లల సమస్యలు లేని,పూర్తి సాయి పిల్లల స్వేచ్ఛపూరిత గ్రామంగా మార్చాలని గౌరవ సర్పంచ్,మండల అధికారులను మరియు గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు,తల్లిదండ్రులు మరియు యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో బాలల హక్కులు మరియు రక్షణపై చైతన్యం పెరిగింది.

## ప్రజలకు అందుబాటులో లేని వైకుంఠధామ రథం

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్02**



జల్ పల్లి డివిజన్ లో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన వైకుంఠధామ రథం యొక్క వాహనాన్ని నిరుపయోగంగా ఉంచినారు పేద ప్రజలకు ఉపయోగపడాలని ఆఖరి మజిలీ కోసం లక్షలు ఖర్చుపెట్టి తీసుకున్న వాహనాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా పెట్టినారు తక్షణమే దానిని రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు అని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యంజల దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జల్ పల్లి డివిజన్ ఇంచార్జ్ యంజల శివకుమార్ మాదిగ అధికారులను కోరుతున్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలి

- పాపన్న గౌడ్ పోరాట చరిత్ర మరవలేనిది
- సర్వాయి పాపన్న నేటి యువతరానికి ఆదర్శం
- తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**



బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత బహుజనులు రాజా అధికారం కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాపన్న గౌడ్ 317 వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రత్నాపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలా లేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్ష నియమన్నారు. 12 మందితో ఏర్పాటైన పాపన్న గౌడ్ సైన్యం 12,000 మంది సైన్యాన్ని తయారుచేసి బహుజన రాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, ప్రతీక అన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని కోరారు. తెలంగాణ ప్రాంతాలలోనీ అన్ని 33 జిల్లా కేంద్రాలలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పడంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుట్టిన జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి పేర్కొన్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఒక ఎకరం స్థలంలో ఉద్యానవనం కూడా నిర్మించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్. రాష్ట్ర కోశాధికారి పాల సైదులు రాష్ట్ర సహాయ కార్యదర్శి బుడిగ నవీన్,సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలదరుడు దేవత్ కిషనాయక్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు మాది రెడ్డి గోపాల్ రెడ్డి బానోతు జానీ నాయకు కొత్తపల్లి వెంకన్న పట్టేటి కిరణ్ శ్రీనివాస్ రెడ్డి రాపర్తి జానయ్య శ్యామ్ సారగండ్ల కోటేషూ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు జగదీశ్వర్ మూల స్థశీభం

### నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 2**

ప్రభుత్వ ఉద్యోగులైన టీఎన్జిఓ లు, నాల్గవ తరగతి ఉద్యోగులకు రాష్ట్ర టీఎన్జీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మూల స్థంభంలాంటివరని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ కొనియాడారు. టీఎన్జిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ రెండవ సారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గురువారం కరీంనగర్ లోని టీఎన్జిఓ భవన్ లో జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సభ్యులు జగదీశ్వర్ కు గజమాలతో ఘనశీగా సన్మానించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేసే ఏకైక నాయకులు జగదీశ్వర్ అని చెబుతూ ఆయన ఉద్యోగుల కోసం చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మరో రెండేళ్లు ఉద్యోగుల సమస్యల కోసం పోరాడే అవకాశం ఉందని,జగదీశ్వర్ వెంట నడుస్తూ ఆయనకు జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల పక్షాన అన్నివిధాలా సహకరశీ అందిస్తామని అరుణ చెప్పారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ, సహా అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, ట్రెజరి చిర్ర సతీష్ కుమార్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ జి.రాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కడప భాగ్య, కోరుట్ల తాలుక ప్రెసిడెంట్ ఎండి అక్తర్,కార్యదర్శి కొర్ర కృష్ణ, ధర్మపురి తాలుక ప్రెసిడెంట్ కొమ్ము ప్రకాష్, కార్యదర్శి దికొండ రజిత, మెట్పల్లి తాలుక ప్రెసిడెంట్ ఎస్కే జావీద్, కార్యదర్శి ఎన్ .దిలీప్, నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ద్వారానే ఇసుక అనుమతులు

**కోహెడ, ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**



ఇకనుండి ఇసుక అనుమతులు ఆన్లైన్ ద్వారానే ఇవ్వడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కోహెడ తహసిల్దార్ పి చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన " మన ఇసుక వాహనం" అనే ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. కావున ప్రజలు ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వ పనులకు ఇట్టి ఆన్లైన్ విధానంలోనే ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఇసుక బుకింగ్ చేసుకొని తరలించుకోవాలని కోరారు. ఎవరైనా అక్రమంగా, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నా పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### – కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరిక

**( శరత్ రావు ప్రజాతిర్పు, బ్యూరో కరీంనగర్) ఏప్రిల్ 2**



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పుకుని ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. తన పేరు ఉపయోగిస్తూ పంచాయతీలు, సెటిల్‌మెంట్‌లు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టే వ్యక్తులపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం అస్సలు సహించదని ఆయన తెలిపారు. అలాగే, కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి పైరవీకారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసే వారిని ప్రోత్సహిస్తానని, ప్రజలను వేధించే వారిని మాత్రం ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమాలకు పాల్పడితే వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారం అందించాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను ఆయన కోరారు.



## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

**హుస్నాబాద్ ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ దేవాలయం (పాటి మీద) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయస్వామి వారి అభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలసి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు నూకల కైలాసం, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, నాయకులు వి. వెంకటరమణ, వల్లపు రాజు, పున్న సది, దండి కొమురయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన ప్రణాళిక గ్రామ సభలు

**హుస్నాబాద్,ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**



చిగురుమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభను ఎంపీడీవో టి విజయ్ కుమార్ చిగురుమామిడి ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి /షాది ముబారక్,కొత్త రేషన్ కార్డులు,ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ వడ్డీలేని రుణాలు,ఇందిరమ్మ చీరలు పంపిణీ,వంటి పథకాలు పొందుతున్న వారి నివేదికలను అధికారులు శాఖల వారీగా గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. గ్రామ సభలో ఉప సర్పంచ్ కాశ బోయిన విజయలక్ష్మి,వార్డు సభ్యులు పన్యాల అన్నపూర్ణ, పోతర్ల శివాంజనేయులు, పోతరవేణి అనిల్, నాగెల్లి హరీష్, రాకం అంజమ్మ, చెరుకు సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యుత్ శాఖ ఏఈ, అగ్రికల్చర్ ఏఇవో, ఐకెపి సీసీ. అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సీఏలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు సి ఎస్. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 02**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో...99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. గ్రామ సభ లో ఏర్పాటు చేసిన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ల స్టాల్ లు సిఎస్ కలెక్టర్ సందర్శించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్నా భోజన పథకం ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను గ్రామ సభ లో తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సి.ఎస్. కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సిఎస్ అందజేశారు. గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సిఎస్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితా దేవి, తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది. ఈ యొక్క కార్యక్రమంలో.. తుమ్మలూరు సర్పంచ్ తుమ్మేటి అండాలు కృష్ణ యాదవ్ ఉప సర్పంచ్ సంగారెడ్డి వార్డు సభ్యులు పెద్దలు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజాపాలన గ్రామసభలలో రసాభాస

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి క్షేత్రస్థాయిలో విచారణ జరపడానికి జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలు రసాభాసగా మారాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లోని గురువారం గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ సభలు నిర్వహించగా పలుచోట్ల అధికారులపై గ్రామస్తులు సభలు నిర్వహించగా పలుచోట్ల అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు లిస్టులో రాకపోవడంతో అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నులు వసూలు చేశారని, సర్వేకు వచ్చిన సమయంలో ఇంటి పన్నులు వసూలు చేయాల్సిన అవసరం ఏముందంటూ అధికారులు నిలదీశారు. ఎంపిక పారదర్శకంగా జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో పలువురు లబ్ధిదారులు గ్రామ సభలో ఉన్న అధికారులతో మాట్లాడుతుండగా వారు ఆ సమయంలో అక్కడి నుంచి వెళ్లిపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడే అంత ఓపిక అధికారులకు లేకపోతే గ్రామసభ ఎందుకు ఏర్పాటు చేశారని మీడియా ముందు వాపోయారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**పెగడపల్లి, ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**



పెగడపల్లి మండలంలోని రాములపల్లి గ్రామపంచాయతీ వద్ద రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది . దీనిలో భాగంగా సర్పంచ్ అమరిశెట్టి లక్ష్మీనారాయణ( మల్లారెడ్డి) గారు ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేసిన విధానం ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాదినవేని మధు మరియు వార్డు సభ్యులు ఆశా వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు పంచాయతీ సెక్రెటరీ ఐకెపి వివోఏ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగిందిరి



## చేగుంట మండలం వడియారం గ్రామం ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలి కలెక్టర్

**మెదక్, ఏప్రిల్ 02 ( ప్రజా తీర్పు):**

క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలుకే గ్రామసభలు. కలెక్టర్ ప్రజల భాగస్వామ్యం, అవసరాలను గుర్తించి, సత్వర పరిష్కారానికి అధికారులు గ్రామ బాట గ్రామ స్థాయిలో పాలన పారదర్శకంగా ఉండాలనే పటిష్టంగా గ్రామసభలు మెదక్ జిల్లాలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' (2026) గ్రామ సభలు జిల్లాలో ప్రశాంతంగా మొదటి రోజు గ్రామ సభలు నిర్వహణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి గ్రామసభల ప్రారంభం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... గురువారం జిల్లాలోని చేగుంట మండలంలోని వడియారం గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. హాజరయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని, గ్రామ పంచాయతీ నివేదికను పంచాయతీ సర్పంచ్ గ్రామ సభలో చదివి వినిపించాగా, పలువురు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్నా భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.. సందర్భంగా గ్రామసభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ., చేగుంట మండలం వడియారం గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామస్తులకు ప్రభుత్వ ప్రయోజనాలను చేరువ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. వడియారం గ్రామ పంచాయతీలో మొదటి విడతగా సుమారు 32 ఇండ్లు, నూతన రేషన్ కార్డులు 188, ఆరోగ్య శ్రీ లో 151 మందికి లబ్ధి, గృహ జ్యోతి 574 మంది లబ్ధి దారులు, రుణ మాఫీ 166 మంది రైతులకు, చేయూత పెన్షన్ ద్వారా 513 మంది, కళ్యాణ లక్ష్మి 25 మంది కి లబ్ధి చేకూరిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందుతాయన్నారు.

## పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ , సంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే

**మెదక్, ఏప్రిల్ 02 (ప్రజా తీర్పు):**



మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు. మెదక్ పట్టణంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు హనుమాన్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు రామభక్త హనుమా ,జై హనుమాన్ జై జై హనుమాన్ అనే నినాదాలతో మెదక్ పట్టణ పురవీధులు హనుమాన్ భక్తుల భక్తి పారవశ్యంతో మారుమోగాయి. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం అని అభివర్ణించారు.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. అని అన్నారు. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## అమీర్‌పేట్ గ్రామంలో ఘనంగా గ్రామసభ - ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం:ముఖ్య అతిథిగా చల్లా నరసింహా రెడ్డి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 02**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రజల్లోకి తెచ్చిన భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సందర్భంగా ఇందులో భాగంగా మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామం లో గ్రామసభ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టియు ఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ- నర్సింగ్, ఉపసర్పంచ్ చేగూరి చంద్రకళ, గ్రామ పాలకవర్గం వార్డ్ సభ్యులు, స్వర్ణ కుమారి, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈరోజు మహేశ్వరం మండలం పరిధిలో ఉన్న అమీర్‌పేట్ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుకు,(కృష్ణ మేస్త్రిబివోడ్డే చంద్రయ్య) గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య , అమీర్‌పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, అమీర్‌పేట్ గ్రామ సర్పంచ్ పోతుల మాల్లమ్మ, గ్రామ ఉప సర్పంచ్ చేగురి చంద్రకళ, గ్రామ వార్డు మెంబర్ సభ్యులు డప్పు జనార్ధన్, మహమ్మద్ రజియా బేగం షఫీ, మంచినీళ్ల శ్రీనివాస్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, మరియు శ్రేణులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజా పాలన'

**హుస్నాబాద్ ఏప్రిల్0 2 (ప్రజా తీర్పు)**

చిగురుమామిడి, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామసభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చిగురుమామిడి తహశీల్దార్ ముద్దసాని రమేష్ పేర్కొన్నారు. గురువారం చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మండలంలోని 17 గ్రామాల్లో ఈ సభలు జరుగుతున్నాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి, అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఏళ్ల నాటి తమ సొంతింటి కల నెరవేరుతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు , పెసరి రాజాకృష్ణ, నాంపల్లి శిరీష, పెసరి ప్రమీల, ఎనగందుల రాజేశ్వరి, కాశవేణి రమేష్, శ్రీ మూర్తి శ్రీనివాస్ ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల సహకారంతో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం = సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 02**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" (99 డేస్ యాక్షన్ ప్లాన్ ) లో భాగంగా, కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కనీ లక్ష్మమ్మ రవి మాదిగ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం మరియు మన గ్రామ అభివృద్ధిపై చర్చించడం జరిగింది .గ్రామస్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను సర్పంచ్ క్షుణ్ణంగా నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ" మన ఊరిని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది, గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని . ఈరోజు చర్చకు వచ్చిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో (ప్రయారిటీ వైస్ ) పరిష్కరిస్తాం. త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటాం అని సర్పంచ్ తెలియజేయడం జరిగింది అధే విధంగా గ్రామం లో ఈరోజు గట్టుపల్లి జంగయ్య ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ చేతుల మీదగా గృహ ప్రవేశం చేసి రిబ్బన్ కట్ చేయడం జరిగింది. ఈ సమవేశంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్ వార్డ్ సభ్యులు, గ్రామ పరిధిలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్ హెచ్ జి- సీసీ మరియు ఓబీలు, అంగన్వాడి, ఆశ తదితర, గ్రామ పెద్దలు , గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## టీఎన్జీవోఎస్ అధ్యక్షులు గా మారం జగదీశ్వర్

**వేములవాడ, ఏప్రిల్ 02 (ప్రజాతీర్పు)**



టీఎన్జీవోఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను సాధించడమే సంఘం ప్రధాన లక్ష్యమని, .ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనం, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020